GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

T MEDIA

సామాజికం... ప్రజల పక్షం

మెయిన్

సంపుటి : 7 | సంచిక : 266 | ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ | మంగళవారం 25-2025 | పేజీలు : 3




## స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ

- ఎన్నికకు షెడ్యూల్ విడుదల

**టీ మీడియా, మార్చి 24, ఢిల్లీ:**
హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూలు విడుదలైంది. ఈనెల 28న నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ రోజు నుంచి ఏప్రిల్ 4 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన, 9 వరకు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. ఏప్రిల్ 23న పోలింగ్, 25న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఎన్నికల కమిషన్ షెడ్యూలు ప్రకటించింది. ఏప్రిల్ 29నాటికి ఎన్నికల ప్రక్రియ ముగియనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ పదవీ కాలం మే 1న ముగియనుండటంతో ఎన్నికకు ఈసీ షెడ్యూలు విడుదల చేసింది.

# ఐసిడిఎస్ ఆల్ టైమ్ రికార్డ్

- 8 ఏళ్లుగా అప్డేట్ కాని అధికారిక వెబ్‌సైట్
- పథకాలు గురించి ప్రచారం నిల్
- వరదలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులు

## కాలం చెల్లిన కమిటీలతో కాలక్షేపం

**టీ మీడియా, మార్చి 24, ప్రత్యేక ప్రతినిధి:**
తెలంగాణ ప్రభుత్వం మహిళ సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. పావలా వడ్డీతో పాటు, స్వయం సమృద్ధి కోసం పలు పథకాలు ప్రవేశపెట్టింది. పేదల ప్రతినిధిగా పేరుగాంచిన మహిళ సీతక్క, ఈ శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. నిత్యం సమీక్షలు చేస్తూ ఆదేశాలు ఇస్తున్నారు. ఇంత జరుగుతున్నా, ఐసిడిఎస్ (మహిళా అభివృద్ధి, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ) కొన్ని జిల్లాల్లో అవినీతిమయం గా మారింది. కోట్ల రూపాయల అవినీతి జరిగింది, జరుగుతోంది. ఈ విషయంలో ఇది ఆల్ టైమ్ రికార్డ్ సాధించింది. 2017 తర్వాత డిజిటెల్ ఇండియా ఐసిడిఎస్ వెబ్‌సైట్‌లో వివరాలు అప్‌డేట్ చేయలేదు.

2017 మార్చి 17న నవికరణ చేసినట్లుగా పేర్కొన్నారు. ఖమ్మం లాంటి చోట 4 ఏళ్ల క్రితం రిటైర్ అయిన ఉద్యోగి కూడా ఇంకా ఉద్యోగంలో ఉన్నట్లు, బదిలీ అయినవారు పాత చోట ఉన్నట్లు వివరాలు ఉన్నాయి. పని చేసే చోట లైంగికంగా ఇబ్బందికి గురైన బాధితురాలి విషయాన్ని పరిశీలించే కమిటీ పేర్లలో బదిలీ అయిన వ్యవసాయ శాఖ అధికారి పేరు ఉంది. బాల కార్మిక నిరోధక చట్టం అమలు, ఆంగన్‌వాడీ కేంద్రాల పర్యవేక్షణ కోసం వేసిన కమిటీల జాడ లేదు. పథకాల గురించి ప్రచారాలు కనిపించవు. స్కాలర్‌షిప్‌లు గురించి ప్రచారం లేదు. ప్రైవేట్ వృద్ధాశ్రమాలు, పిల్లల సంరక్షణ కేంద్రాల సందర్శనలు ఉండవు. కొన్ని జిల్లాల్లో మాత్రం అధికారులు, సిబ్బంది మధ్య అధిపత్య పోరు భారీగా ఉంది. కానీ, అంతా ఫీల్ గుడ్ గా, అన్ని శాఖలతో సమన్వయం ఉన్నట్లు నివేదికలు తయారవుతున్నాయి. టీ




మీడియా బృందం క్షేత్ర స్థాయి పరిశీలనలో అనేక విషయాలు వెల్లడి అయ్యాయి ఆశాఖ అధికారిక డిజీటెల్ ఇండియా వెబ్ సైట్ వివరాలు పరిశీలిస్తే జిల్లా సంక్షేమ అధికారి, మహిళా అభివృద్ధి, శిశు వికలాంగుల ,వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఖమ్మం లో నడపబడుతున్న (7) ఐ.సి.డీ.ఏస్ ప్రాజెక్ట్ లు పరిధిలో (1605) మెయిన్ అంగన్ వాడి కేంద్రములు ,(291) మినీ అంగన్వాడి కేంద్రములు నడపబడు చున్నవి. ఈ కేంద్రములలో, గర్భవతులు, బాలింతలు , 6నెలల నుండి 6 సంవత్సరాల వరకు పిల్లలు ఈ క్రింద తెలుపబడిన సేవలను ఉదయం 9.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు పొందుచున్నారు.పోషకాహార పథకంఆరోగ్యలక్ష్మి ఒక్క పూట పూర్తి భోజన పథకం, పూర్వ ప్రాథమిక విద్య వ్యాధి నిరోధక టీకాలుఆరోగ్య పోషణ విద్యఅమలు చేస్తున్నారు. పోషకాహార పథకం క్రింద 6నెలల నుండి 3 సంవత్సరాల పిల్లలకి బాలామృతం టి.హెచ్.ఆర్ రూపంలో అంగన్ వాడి కేంద్రములలో ఇంటికి ఇస్తారు.


, 3 సంవత్సరాల నుండి 6 సంవత్సరాల పిల్లలకి అంగన్ వాడి కేంద్రములలో భోజనం అందిస్తారు.

### వికలాంగుల, వయోవృద్ధుల విభాగం లోపథకాలు

వివాహ ప్రోత్సాహక బహుమతి, స్వయం ఉపాధిపథకం, ఉపకారవేతనము (1తరగతినుండి10తరగతివరకు), ఉపకారవేతనము (ఇంటర్ ఆ పై తరగతి వారికి), సహాయక ఉపకరణాలు. అమలగుచున్నవి. ఎం.కుముధిని, సామాజిక కార్యకర్త, మహిళా కార్యకర్త చైర్‌పర్సన్, నేటికీ 2020 నాటి కమిటీ పని ప్రదేశంలొ ఎవరైనా మహిళ లైంగిక వేధింపు ల కు గురి అయితే ఈ కమిటీ కి పిర్యాదు చేయవచ్చు.ఆ మహిళ కు రక్షణ,సంరక్షణ,పునరావాసం, పరిహారం కోసం ఈ కమిటీ ఆదేశాలుఇస్తుంది.ఈ కమిటీ ఒకటి ఉంది అనేది ప్రచారం లొ లేదు.పోలీస్ లు కేసు నమోదు చేస్తే అప్పుడు మాత్రమే స్పందిస్తారు.కమిటీ లొ సభ్యులు గ ఉన్న వ్యవసాయ అధికారిణి ఖమ్మం జిల్లా నుండి బదిలీ అయ్యారు.మిగిలిన వారు అదే పరిస్థితి.మహిళ సంక్షేమం విషయం ఐసి డి ఎస్ పని తిరుకు ఇది నిదర్శనం అనే అభిప్రాయం ఉంది సభ్యులు ఎన్.విజయ నిర్మల, జిల్లా,వ్యవసాయ అధికారి ఎస్.కె.నర్సీన్, న్యాయవాదిరాలు ,ఎస్.శ్రీలక్ష్మి సభ్యురాలు,సిహెచ్.సంధ్యా రాణి, డిడబ్ల్యుఓ ఎక్స్–అఫీషియో సభ్యురాలు ఖమ్మం.


### రిటైర్,బదిలీ అయిన ఇక్కడ విధుల్లో

ఖమ్మం సిటీ లొ విధుల్లో ఉన్న 10 మంది సూపర్ వైజర్ల లొ సామ్రాజ్యం (ఆధార్ నెంబర్




ఐసిడిఎస్ వెబ్‌సైట్

56743890067)అనే ఆమె 4 ఏళ్ళు క్రితం రిటైర్ అయ్యారు.విధుల్లో ఉన్న కాలం లొ ఆమె 9704972257 సెల్ నంబర్ వాడారు.అప్పటి ఎంప్లాయ్ ఐడి ఆమెది 1184 గ ఉంది ఇంకా ఆమె విధుల్లో ఉన్నట్లు అధికారిక వెబ్ సైట్ లొ ఉంది. బదిలీ పై వెళ్ళిన, ఖమ్మం విధుల్లో ఉన్నట్లు పేర్కొన్నరు. రాష్ట్ర వ్యాపతంగా పలు జిల్లా ల్లో ఉన్నాయి.ఆ శాఖ పనీతిరుకు అద్దం పడుతోంది.




చివరిగా నవీకరించబడినది : మార్చి17, 2025 అని ఉన్న వెబ్సైట్



## ఈ టూర్‌లో నైనా తేలేనా?

- సీఎం ఢిల్లీ పర్యటనపై ఆశలు
- ఢిల్లీకి కాంగ్రెస్ కీలక నేతలు

**టి మీడియా, మార్చి 24, హైదరాబాద్ బ్యూరో :**
మంత్రి వర్గ విస్తరణ ఉగాది నాటికి పూర్తయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు అయ్యాక మంత్రివర్గ విస్తరణపై ఏఐసీసీ దృష్టి సారించే అవకాశం ఉందని రాష్ట్ర నాయకత్వం భావిస్తోంది. కానీ పార్టీ అధిష్ఠానం తక్షణమే ఢిల్లీకి రావాలని పార్టీ కోర్ కమిటీ సభ్యులను పిలుపునివ్వడంతో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సీనియర్ నేత, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలు ఢిల్లీ వెళ్లారు.కాంగ్రెస్ అగ్ర నేతలు ఖర్గే, రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో రాష్ట్ర నేతల సమావేశం అయ్యారు. ప్రధానంగా మంత్రి వర్గ విస్తరణపైనే పార్టీ అధిష్ఠానం చర్చించే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అటు మంత్రి వర్గ విస్తరణపై పార్టీలో కసరత్తు పూర్తి చేసినట్లు తెలుస్తోంది.

### వారికి మంత్రి పదవి దక్కేనా ?

ఇటీవల రెండు రోజుల కిందట సీఎం రేవంత్‌రెడ్డితో పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర నాయకులు దాదాపు రెండు గంటలపాటు చర్చించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇవాళ ఉన్నఫలంగా పార్టీ అధిష్ఠానం పిలుపుతో ఈ సాయంత్రం కాంగ్రెస్ పెద్దలతో జరిగే సమావేశంలో మంత్రివర్గ విస్తరణే ప్రధాన అంశంగా చర్చ జరిగే అవకాశాలు ఉన్నాయని పీసీసీ వర్గాలు చెబుతున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం మేరకు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన హామీ మేరకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వివేక్‌లను మంత్రి వర్గంలోకి తీసుకోవాలన్న యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఉన్న ఆరింటిలో రెండు మంత్రి పదవులు అధిష్ఠానం కోటా కింద పోతే మరో

మిగతా 3లో..

## ఏపీ, తెలంగాణల్లో స్కూళ్లకు వేసవి సెలవులు

### ఏప్రిల్ 27 నుంచి జూన్ 11 వరకు

**టీ మీడియా, మార్చి 24, హైదరాబాద్ బ్యూరో:**
పరీక్షల కాలం ముగిసింది.. ఇక వేసవి సెలవులు వచ్చేస్తున్నాయ్. మొదట ఇంటర్.. ఆ తర్వాత టెన్త్ పరీక్షలు పూర్తి చేసిన విద్యార్థులకు సూపర్ గుడ్ న్యూస్. ఈ ఏడాది వేసవి సెలవులు భారీగానే ఉండనున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఏప్రిల్ 24న చివరి పనిదినం కాగా.. మరో మూడు రోజులు అనగా ఏప్రిల్ 27న ఫలితాలు ప్రకటించి.. స్కూల్స్‌కి వేసవి సెలవులు ఇవ్వనున్నట్టు తెలుస్తోంది. ఏపీలోని పాఠశాలలకు ఏప్రిల్ 27 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులు కాగా.. తిరిగి జూన్ 12న స్కూల్స్ రీ–ఓపెన్ కానున్నాయి. అటు తెలంగాణలోనూ పాఠశాలలకు భారీగానే వేసవి సెలవులు ఉండనున్నాయి. ఏప్రిల్ 27 నుంచి జూన్ 11 వరకు సెలవులు ఉండనున్నాయి. తిరిగి స్కూల్స్ జూన్ 12న తెరుచుకోనున్నాయి. గత సంవత్సరంలోనూ జూన్ నెలలో వడగాల్పులు విపరీతంగా ఉండటం వల్ల.. ఈ సెలవుల తేదీలు మారే అవకాశం లేకపోలేదు. అయితే వేసవి సెలవులపై ఒకట్రెండు రోజుల్లో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.అటు ఏపీలో ఇంటర్ విద్యలో కీలక మార్పులు అమలు చేయనున్న కూటమి సర్కార్. దానికి అనుగుణంగా అకాడమిక్ క్యాలెండర్ సిద్ధం చేసినట్టు సమాచారం.



ఏటా జూన్ 1న ప్రారంభమయ్యే ఇంటర్ విద్యా సంవత్సరం ఈ ఏడాది ఏప్రిల్ 1న మొదలుకానుందని తెలుస్తోంది. ఏప్రిల్ 7 నుంచి అడ్మిషన్లు స్టార్ట్ చేసి ఏప్రిల్ 24 నుంచి క్లాసులు నిర్వహిస్తారట. ఆపై మే నెలాఖరు వరకు సెలవులుండగా.. జూన్ 2న తిరిగి కాలేజీలు ప్రారంభం అవుతాయి. మొత్తం 235 రోజులు తరగతులు జరగనున్నాయి. అలాగే వేసవి సెలవులు కాకుండా మొత్తం 79 హాలిడేస్ ఉంటాయని సమాచారం.

## 5 వేల 58 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్

- టీటీడీ.. పాలకమండలి ఆమోద ముద్ర
- ఆస్తులు పరిరక్షించేందుకు ప్రత్యేక కమిటీ
- భేటీలో కీలక నిర్ణయాలు

**టీ మీడియా, మార్చి 24, తిరుమల:**
ముఖ్యమంత్రి ఆదేశాలతో.. తిరుపతిలో ముంతాజ్ హోటల్‌కు కేటాయింపులు రద్దు చేసింది టీటీడీ బోర్డు. టీటీడీ ఆస్తులు పరిరక్షించేందుకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయడంతో పాటు..భూములపై న్యాయపరమైన వివాదాలపై పరిష్కారం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. టీటీడీలో విధులు నిర్వహిస్తున్న హిందూయేతర ఉద్యోగుల తొలగింపుపై తీర్మానం చేశారు. భూములు కేటాయించినా కూడా పనులు ప్రారంభించకపోవడంతో సైన్స్‌సిటీకి కేటాయించిన ల్యాండ్స్‌ను తిరిగి వెనక్కి తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నారు.

### టీటీడీ నిర్ణయాలు

గత ప్రభుత్వ హయాంలో ముంతాజ్ హోటల్స్‌కు ఇచ్చిన భూ కేటాయింపులను రద్దు చేస్తున్నట్లు సిఎం గారు ప్రకటించారు. భవిష్యత్తులో తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) పరిధిలోని శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని ఉన్న ప్రాంతాల్లో ఎలాంటి వ్యాపార కార్యకలాపాలు చేపట్టకుండా నిర్దిష్టమైన కార్యాచరణ అమలు.ఇప్పటికే ఏడు కొండల ఆనుకుని వున్న



భూముల్లో వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రభుత్వ విభాగాలకు చెందిన భూములను టిటిడి స్వాధీనం చేసుకుని, వాటికి ప్రత్యామ్నాయంగా చూపడానికి, ఈ అంశంపై తదుపరి చర్యల కొరకు ప్రభుత్వానికి నివేదన. ముందుముందు శ్రీవారి ఏడు కొండలకు ఆనుకుని వున్న భూములలో ఆధ్యాత్మిక కార్యక్రమాలు మాత్రమే జరిగేలా ధార్మిక చట్టాల్లో సవరణలు.శ్రీవారికి దేశ వ్యాప్తంగా ఉన్న ఆస్తులను పరిరక్షించడం, వాటిని సద్వినియోగపరచడం ప్రధాన లక్ష్యంగా విస్తృత చర్యలు. న్యాయస్థానాల్లో వివాదాల్లో ఉన్న స్వామివారి ఆస్తుల వివాదాలను వేగంగా విచారణ ప్రక్రియ పూర్తి అయ్యి సద్వినియోగంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయడం జరుగుతుంది.శ్రీవారి పవిత్ర భూమిలో ఒక్క అంగుళం కూడా అనధికార ఆక్రమణలు ఉండకుండా చర్యలు తీసుకుంటాం.టిటిడిలో విధులు నిర్వహించే ఉద్యోగులు అందరూ హిందూ ధర్మానుసారం మాత్రమే ఉండేలా చర్యలు చేపడుతున్నాం. ప్రస్తుతం విధుల్లో ఉన్న ఇతర మతస్థులను వారి హోదాకు తగినట్లుగా, వారి మనోభావాలకు భంగం కలగకుండా వివిధ ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా వారిని బదిలీ లేదా విఆర్ఎస్ ఇచ్చేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుంది.దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో టిటిడి ఆలయాలు

మిగతా 3లో..

## పదో తరగతి ప్రశ్నాపత్రం లీక్

- ఆరుగురు అరెస్ట్
- తన ప్రమేయం లేదని వాపోయిన విద్యార్థిని



**టి మీడియా, మార్చి 24, నకిరేకల్ :**
నల్గొండ జిల్లా నకిరేకల్‌లో పదో తరగతి తెలుగు పరీక్ష పత్రం లీకేజ్ ఘటనపై విచారణ వేగంగా జరుగుతుంది. ఘటనలో ఆరుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల్లో ఒక బాలుడు, జిరాక్స్ కేంద్రం నిర్వాహకుడు ఉన్నారు. నిందితుల వద్ద నుంచి ఐదు చరవాణిలు, జిరాక్స్ యంత్రం, కంప్యూటర్‌ని స్వాధీనం చేసుకున్నారు. దర్యాప్తు చేస్తున్న పోలీసులు ఇంకా కేసులో మరికొంత మంది ప్రమేయం ఉందని చెబుతున్నారు. ప్రశ్నాపత్రం లీకేజీతో సమస్యాత్మకంగా మారిన పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ పహారా నడుమ పదో పరీక్షలు జరుగుతున్నాయి.బలవంతంగా సంతకం చేయించుకున్నారు : మరోవైపు ఈ ఘటనలో డీబార్ అయిన విద్యార్థిని పోలీసులు విచారణ తర్వాత తన చేత బలవంతంగా సంతకం చేపించుకుని డీబార్ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని జిల్లా ఉన్నాతధికారులను కోరింది. అధికారులు స్పందించి తనకు పరీక్షలు రాసే వెసులుబాటు కల్పించాలని, లేదంటే తన భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వాపోయింది.ఈనెల 21 తేదీన పదో తరగతి పరీక్షలు ప్రారంభమైన కొద్దిసేపటికే నల్గొండ జిల్లాలో తెలుగు ప్రశ్నాపత్రం సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది. నల్గొండ జిల్లా నకిరేకల్‌లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల పరీక్ష కేంద్రంలోని 8వ నంబర్ గది నుంచి పదో తరగతి తెలుగు ప్రశ్నాపత్రం చిత్రాలు బయటకు వచ్చాయి. ఘటనపై డీఈవో భిక్షపతి, ఆర్డీవో అశోక్ రెడ్డి, నకిరేకల్ ఎంఈవో నాగయ్య, జిల్లా పరీక్షల విభాగం అధికారులు విచారణ చేపట్టారు.పేపర్ లీకేజీకి బాధ్యులైన చీఫ్ సూపరింటెండెంట్ పోతులు గోపాల్‌తో పాటు డిపార్ట్మెంటల్ ఆఫీసర్ రామ్మోహన్ రెడ్డిని విధుల నుంచి తొలగించారు. విధుల్లో నిర్లక్ష్యం వహించిన ఇన్విజిలేటరను సుధారాణిని సస్పెండ్ చేశారు. పరీక్షలు మొదటి రోజే పేపర్ లీకేజీ కావడంతో జిల్లా విద్యాశాఖ



## ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం..!


**టీ మీడియా, మార్చి 24, మేడ్చల్:**
నిర్భయ లాంటి కఠిన చట్టాలున్నప్పటికీ.. మహిళలు, చిన్నారులపై అఘాయిత్యాలు ఆగడం లేదు.. కామాంధులు రోజురోజుకు రెచ్చిపోతూ.. దారుణాలకు పాల్పడుతున్నారు.. ఎప్పటికప్పుడు కఠిన చర్యలు తీసుకుంటున్నా.. శిక్షలు విధిస్తున్నా.. నేరాలు మాత్రం ఆగడం లేదు.. తాజాగా.. హైదరాబాద్ నగరం పరిధిలో మరో దారుణం చేసుకుంది.. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్తున్న ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం జరిగింది.. ఈ ఘటన సంచలనంగా మారింది.. సికింద్రాబాద్ నుంచి మేడ్చల్ వెళ్తున్న ఎంఎంటిఎస్ ట్రైన్‌లో ఒంటరిగా ఉన్న యువతిపై ఓ దుండగుడు అత్యాచారయత్నం చేశాడు.. దీంతో యువతి అతన్ని ప్రతిఘటించి.. కదులుతున్న

మిగతా 3లో..

## రిజిస్ట్రేషన్ల ఛార్జీలు పెంపు

- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించే ఆలోచనలేదు

3లో..




## మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఎండ తీవ్రత సమాచారం

- మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

3లో..

# కాంట్రాక్టర్ల నిర్లక్ష్యంతో రోడ్డుపై తరచు ప్రమాదాలు

- అధికారులను సస్పెండ్ చేయాలి
- మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ డిమాండ్



**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 28వ వార్డు వెంగల్ రావు నగర్ కాలనీలో అధికారుల, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం. రోడ్డు కోసం రోడ్డు త్రవ్వారు వదిలి పెట్టారు. ఆరు నెలలుగా పట్టించుకోని వ్యవస్థ సంబంధిత అధికారులను తక్షణమే సస్పెండ్ చేయాలి అని మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు డిమాండ్ చేశారు. గత ఆరు నెలల క్రితం రోడ్డుకు మంజూరు అయిందని చెప్పి 28వ వాడు వెంగళరావు కాలనీలోని శ్రీవాణి కాలేజీ వెనకాల , చాణిక్య స్కూల్ వైపు, యాదవ సంఘం భవనం పక్కన, ఆర్టీసీ కాలనీ వైపు వెళ్లే రోడ్డు కోసం రోడ్డుపై మట్టిని త్రవ్వారు దానిపై అక్కడక్కడ డస్ట్ వేశారు. అంతే అక్కడి నుండి నిత్యం ప్రజల ఇబ్బంది పడుతున్నా పట్టించుకునే నాధుడు లేదు. గత ఆరు నెలలుగా ఏంఈ దగ్గరికి వెళ్లినా వారు సమయానికి ఆఫీస్ లో ఉండరు. ఫోన్ చేస్తే ఎత్తరు, కాంట్రాక్టర్ ఎవరో తెలియదు. డిఈని అడుగుతే నాకు తెలియదు నా వర్క్ కాదు అంటూ తప్పించుకున్నాడు. సోమవారం అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు వెళ్లి నిలదీస్తే అది పబ్లిక్ హెల్త్ డి.ఈ కిందికి వస్తుంది మున్సిపాలిటీ ఏఈ ప్రశాంత్ కు సంబంధం అని తెలిపాడు. పబ్లిక్ హెల్త్ డీఈకి ఫోన్ చేసి వెంటనే రోడ్డు వేయాలని డిమాండ్ చేయడం జరిగింది. దీనివల్ల ఆరు నెలలుగా 28 వ వార్డు ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ద్విచక్ర వాహనాలు కింద పడి కాలు విరగొట్టు కున్నారని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు. వెంటనే ఆ పనులు చేపట్టకుంటే వెంగళరావు కాలనీ మాజీ కౌన్సిలర్ గా, వాడు ప్రజల తరఫున స్థానిక ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి కి, జిల్లా కలెక్టర్కు కి , పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని, అలాగే 28వ వార్డులో గతంలో నేను చేసిన అభివృద్ధి తప్ప ఇలాంటి అభివృద్ధి జరగలేదని పలు సమస్యలు అలాగే మిగిలిపోయాయని త్వరలో వాటిని పూర్తి చేయగలరని నమ్మకంతో ముందుకు వెళ్తానని ఈ సందర్భంగా సతీష్ యాదవ్ తెలిపారు.



# పట్టపగలున్యాయవాది దారుణ హత్య..!




**టీ మీడియా, మార్చి 24, హైదరాబాద్:**
రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నగరంలో వరుస హత్యలు కలకలం రేపుతున్నాయి. ఆదివారం ఓ వ్యక్తిని పాత కక్షల నేపథ్యంతో దారుణంగా నరికి చంపిన సంగతి తెలిసిందే. ఈ ఘటన మరువక ముందే సోమవారం ఉదయం పట్టపగలు మరో దారుణం చోటు చేసుకుంది. అందరూ చూస్తుండగా ఓ లాయర్ దారుణ హత్యకు గురయ్యాడు. వివరాల్లోకెళ్తే..చంపాపేట డివిజన్ ఐఎస్ సదన్‌లో సోమవారం ఉదయం ఓ లాయర్ దారణహత్యకు గురయ్యాడు. అంబేద్కర్‌వాడలో న్యాయవాది ఇజ్రాయెల్‌ను దస్తగిరి అనే వ్యక్తి కత్తితో పొడిచాడు. తీవ్రగాయాల పాలైన అతడిని వెంటనే అపోలో ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ లాయర్ ఇజ్రాయెల్ మృతి చెందాడు. అసలేం జరిగిందంటే..అడ్వకేట్ ఇజ్రాయెల్ ఇంట్లో ఓ మహిళ కిరాయికి ఉంటున్నది. ఆమెను దస్తగిరి అనే ప్రైవేటు ఎలక్ట్రీషియన్ గతకొంతకాలంగా వేధిస్తున్నాడని ఇజ్రాయెల్‌ను ఆశ్రయించింది. దీంతో బాధితురాలి తరఫున ఇజ్రాయెల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ విషయం తెలుసుకున్న దస్తగిరి లాయర్ ఇజ్రాయెల్‌పై కక్షపెంచుకున్నాడు. నాపైనే పోలీసులకు ఫిర్యాదు చేస్తావా? అంటూ దస్తగిరి ఉదయం అడ్వకేట్‌పై దాడిచేసి హత్య చేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు. కేసు నమోదుచేసి నిందితుడిన అదుపులోకి తీసుకున్నారు. పట్టపగలు అందరూ చూస్తుండగా ఈ దారుణం చోటు చేసుకోవడంతో స్థానికులు భయంతో హడలెత్తిపోయారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## సన్నాహక సమావేశం

**టీ మీడియా, మార్చి 24, మేడ్చల్:**
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గం లో బాలనగర్ సామ్రాట్ హొటల్, లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ జిల్లా సన్నాహక సమావేశ కార్యక్రమం జరిగింది... పిసిసి కోఆర్డినేటర్ ఇంచార్జ్ లు గా చౌహన్ శివ, కృష్ణ పని, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. మేడ్చల్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు కోలన్ హనుమంత్ రెడ్డి, బండి రమేష్, వజ్రష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సత్యం శ్రీరంగం, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ, నాయకులు, ఐ ఎన్ టి యు సి, నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.




# ఎమ్మెల్యేను అరెస్ట్ చేయాలి

- విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ని అరెస్ట్ చేయాలని దిష్టిబొమ్మ దగ్నం చేసిన గిరిజన నాయకులు.హస్తినా పురం డివిజన్ గిరిజన మహిళా కార్పొరేటర్ పై అసభ్యకరమైన వ్యాఖ్యలు చేసినందుకు ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదయింది. ఈ కేసులో సుధీర్ రెడ్డిని అరెస్టు చేయాలని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బంజారా గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, గిరిజన సంఘ వెంకటేష్ నాయక్, మల్లేష్ నాయక్ , సంతోష్ నాయక్ , మహేష్ నాయక్ , రాకేష్ నాయక్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గిరిజన సంఘాల నాయకులు మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు లో సుధీర్ రెడ్డిని తక్షణమే అరెస్టు చేయాలని అరెస్టు చేయకపోతే త్వరలో వేలాది మందితో డిజిపి ఆఫీస్ ముట్టడిస్తామని అదే విధంగా నేషనల్ ఎస్సీ ఎస్టీ కమిషన్, నేషనల్ మహిళా కమిషన్ కు ఆశ్రయిస్తామని చెప్పడం జరిగింది.



## కమిషనర్ ఆదేశాల మేరకు ఆస్తి పన్ను వాసులు

**టీ మీడియా, మార్చి 24, మేడ్చల్:**
సోమవారం రోజు దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ఎం వెంకటేశ్వర్ నాయక్ ఆదేశాల మేరకు దుండిగల్ మున్సిపల్ పరిధిలోని గాగిలాపూర్ లో వార్డ్ ఆఫీసర్ ఎం రవీందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి టాక్స్ కలెక్షన్ వసూలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ యజమానులు అందరూ, ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సుభాష్, బిల్ కలెక్టర్ సుజాత, బిక్షపతి, నరేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.



## మురికి కాలువలను శుభ్రం చేయించిన మెకానిక్ శ్రీను

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి పట్టణంలోని 22 వ వార్డు శ్వేతనగర్, మర్రి చెట్టు అంజనేయ గుడి కాలనీలో అధికారులు చెత్త పేరుకు పోయి నీటి ప్రవాహానికి అడ్డం ఏర్పడడంతో మురికి కాలువల శుభ్రం చేయాలని మున్సిపల్ అధికారులకు 22 వ వార్డు నాయకులు మెకానిక్ శ్రీను విన్నావించారు. సరైన స్పందన రాకపోవడంతో ప్రయివేట్ కార్మికుని తో మురికి కాలువలలోని చెత్త చెదారం తీయించి మురుగు నీరు పారే విధంగా మెకానిక్ శ్రీను శుభ్రం చేయించారు.



## సాఫ్ట్వేర్ ఉద్యోగి ఆత్మహత్య

**టీ మీడియా ,మార్చి 24 ,ఆత్మకూర్ :**
జూరాల ప్రాజెక్టులో సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన వెలుగులోకి వచ్చింది. కర్ణాటక రాష్ట్రం బీజాపూర్ కి చెందిన సుజై కులకర్ణి హైదరాబాద్ లోని బోస్ సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. ఇతనికి రెండు నెలల క్రితమే పెళ్లయిందని సమాచారం. శుక్రవారం నాడు జూరాల ప్రాజెక్టుకు వచ్చానని వాళ్ళ ఇంట్లో ఫోన్ చేసి చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేసుకున్నాడు. అదృశ్యమైన వ్యక్తి గురించి మరిచింత పోలీసులకు తెలియజేయగా ఆ వ్యక్తి గురించి గాలించారు. శుక్రవారం నాడు చనిపోయిన వ్యక్తి సోమవారం నాడు బయటపడింది. మృతదేహాన్ని బయటికి తీసి ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాజెక్టు సమీపంలో మృతిని బైక్ ల్యాప్టాప్ బ్యాగు లభించిందని ఎస్సై సురేష్ తెలిపారు.





## లబ్ధిదారులకు సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**టీ మీడియా, మార్చి 24, మేడ్చల్:**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఒరిగంటి వెంకటరమరాజు కు రూ.60,000/-, జి. లక్ష్మమ్మ కు రూ. 35,000/-ల చెక్కులు అందజేశారు.అనంతరం కూన శ్రీశైలం గౌడ్ గారి రోజువారి కార్యాచరణలో భాగంగా తన నివాసం వద్ద నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని.. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ నియోజకవర్గం ప్రజలకు సీఎం సహాయనిధి ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు. ప్రజాపాలనలో ప్రజా సంక్షేమనికి మన కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందాన్నారు.నియోజకవర్గం అభివృద్ధికి తోడ్పడుతానన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇంచార్జ్ ఇర్షాద్ అహ్మద్ నాసిర్

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంఆర్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో సోమవారం జై బాపు,జై భీమ్,జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న వనపర్తి జిల్లా ఇంచార్జ్ శ్రీ ఇర్షాద్ అహ్మద్ నాసిర్ , వనపర్తి జిల్లా డీసీసీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షతన నేడు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. జిల్లా ఇంచార్జ్ ఇర్షద్ అహ్మద్ నాసిర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర. మహాత్మా గాంధీ అంబేద్కర్ సిద్ధాంతాలు రాజ్యాంగ విలువలను కాపాడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేపట్టాం ఏడాది పాటు ప్రతి గ్రామానికి సందర్శించేలా రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ప్రతిరోజు ఉదయం రెండు గ్రామాలు సాయంత్రం రెండు గ్రామాలు పాదయాత్ర చేపట్టి రాజ్యాంగ విలువలను ప్రజలకు వివరించాలని సూచించడం జరిగింది. వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ భారతదేశం నేడు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటుంది గత 10 ఏళ్లకు పైగా దేశాన్ని పాలిస్తున్న బీజేపీ రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాస్వామ్య పాలన సాగిస్తున్నది. రాజ్యాంగ ప్రకారం ప్రజాస్వామ్య వ్యవస్థలను కాపాడుతూ గౌరవిస్తూ పాలన చేయాల్సిన పాలకులు నేడు వ్యవస్థలను నాశనం చేస్తూ తమ ఆధీనంలోకి ప్రజాస్వామ్య స్ఫూర్తిని కాలరాస్తుందని దేశ ప్రజలకు సమాన హక్కులు సమ న్యాయం కల్పించాలన్న పాలకులు రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్చను కాలరాస్తున్న నేటి బిజెపి పాలకుల తీరు అక్షయపనీయంగా ఉంది రాజ్యాంగం ఇచ్చిన మత స్వేచ్చను కాల రాస్తూ కట్టు, బొట్టు, తిండి, పూజ అన్నిటి పైన అక్షాంలు ప్రజల హక్కులకు భంగం కలిగిస్తున్నారు ఇలాంటి తరుణంలో రాజ్యాంగాన్ని కాపాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడు పైన ఉన్నది అని సూచించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఓబీసీ జిల్లా అధ్యక్షులు కోట్ల రవి, జిల్లా కార్యదర్శి మొగిలి సత్య రెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంకి వెంకటేష్,జిల్లా మహిళా అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి, వనపర్తి టౌన్ అధ్యక్షులు చీర్ల చందర్, జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ఎం దేవన్న యాదవ్, ఎస్టీ సెల్ స్టేట్ సెక్రెటరీ దేవిజా నాయక్, కాంగ్రెస్ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దివాకర్ యాదవ్, జిల్లా ఎన్ఎస్యుఐ జిల్లా అధ్యక్షులు రోహిత్, జిల్లా సేవాదళ్ జానకి రాములు, వివిధ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు , అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్లు, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## ఓపెన్ కాస్ట్ 5 తనిఖీ

**టీ మీడియా,మార్చి 24,గోదావరిఖని :**
డైరెక్టర్ ఆపరేషన్ ఎల్ వి సూర్యనారాయణ సోమవారం ఓ సి 5 ని తనిఖీ చేసారు, ఉత్పత్తి,ఉత్పద కత పెంచే దిశగా తీసుకుంటున్న చర్యలను సమీక్షించి తగు సూచనలు చేశారు.షావేల్ యొక్క పని స్థలాలు తనిఖీ చేసారు,ఎండాకాలంలో తీసుకుంటున్న జాగ్రత్తలు తెలుసుకున్నారు మరియు గ్యాలరీలలో ఫైర్ ఆపడానికి తీసుకుంటున్న చర్యలు సమీక్షించి తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ ఆర్.జి 1 లలిత్ కుమార్,ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, ప్రాజెక్టు మేనేజర్ అనిల్ గబలే,సేఫ్టీ ఆఫీసర్ పొనుగోటి శ్రీనివాస్, సర్వేయర్ దీటి చంద్రమౌళి పాల్గొన్నారు.



## మల్లన్న కళ్యాణ మహోత్సవంలో మల్లారెడ్డి

**టీ మీడియా, మార్చి 24, మేడ్చల్:**
మేడ్చల్ నియోజకవర్గం మేడ్చల్ మండలం పూడూర్ గ్రామ పరిధిలోని శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో జరిగిన మల్లన్న కల్యాణ మహోత్సవ కార్యక్రమంలో సతిసమేతంగా చామకూర మల్లారెడ్డి మాజీ మంత్రివర్యులుమేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు పాల్గొన్నారు ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకున్నారు మల్లారెడ్డి మాట్లాడుతూ అందరూ కూడా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు అనంతరం 16లక్షల నిధులతో నిర్మాణం చేపట్టిన యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించారు.



## యాభై గజాలకు 100% పెనాల్టీలు ఏంటి..?

- బిఆర్ఎస్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**టీ మీడియా, మార్చి 24, మేడ్చల్ :**
తెలంగాణ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ఈరోజు జరిగిన చర్చల్లో నలభై, యాభై గజాల ఇళ్లకు ప్రాపర్టీ ట్యాక్స్ వసూళ్ళ అపరాధ రుసుము విధింపుపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నలభై, యాభై గజాల ఇళ్లకు 100% పెనాల్టీ వసూలు చేస్తూ మూడేళ్ల నుంచి ముందుగానే ఆస్తిపన్ను వసూలు చేయడం ఏమిటి కొన్ని రెసిడెన్షియల్ ఇళ్లకు కమర్షియల్ టాక్స్ ల లాగా ఆస్తి పన్ను విధించడం ఏమిటి కుక్కల బెడద సమస్య నగరంలో తీవ్రంగా ఉంది. కాబట్టి వెంటనే ప్రభుత్వం కుక్కల బెడద సమస్యకు తగిన చర్యలు చేపట్టాలి. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఆస్తి పన్ను విధింపుల విషయ ంలో పునః సమీక్షించి రెక్కాడితే గాని డొక్కాడని పేద ప్రజలకు ఆస్తి పన్ను బూచి నుంచి ఉపశమనం కలిగించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలి.

## వేటగాళ్ల ఉచ్చుకు యువకుడు బలి

**టీ మీడియా, మార్చి 24,సింగరేణి(కారేపల్లి) :**
వన్యప్రాణులను వేటాడేందుకు అమర్చిన విద్యుత్తు తీగలు తాకి యువకుడు మృతి చెందిన ఘటన కారేపల్లి మండలం చీమలపాడులో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెల్పిన వివరాలు ఇలా ఇన్నాయి. చీమలపాడుకు చెందిన తండ్రి కొడుకులు మేకల కోటయ్య, మేకల కరుణాకర్(18) లు తమ మేకలు తప్పి పోవటంతో వాటిని వెతుకుతూ పాటిమీదిగుంపు సమీపంలోని బోద్దుబండా వాగువైపు వెళ్ళారు. ఆ ప్రాంతంలో కొందరు అడవి జంతువుల వేటకు విద్యుత్ తీగలు అమర్చారు. వాటిని గమనించని కరుణాకర్ విద్యుత్ తీగలకు తాకి విద్యుత్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు. గమనించిన తండ్రి కోటయ్య గ్రామస్తులకు విషయం తెల్పటంతో వారు పోలీసులకు సమాచారం అందించారు. గతంలో కూడా అనేక సార్లు మనుషులు, గేదెలు, ఆవులు విద్యుత్ వేట తీగలకు చిక్కుకోని మృత్యువాత పడ్డారు. దీనిపై సమగ్ర విచారణ చేసి దోషులకు కఠినంగా శిక్షించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.



## కానిస్టేబుల్ కుటుంబానికి ఎక్స్గ్రేషియా

- అందజేసిన జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :**
పోలీసు భద్రత పథకం పోలీసు కుటుంబాలలో కొత్త వెలుగులు నింపుతూ, ఆర్థిక భరోసా కల్పిస్తుందని వనపర్తి జిల్లా ఎస్పీ శ్రీ రావుల గిరిధర్ అన్నారు. సోమవారం రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ఏఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు,పిఎస్ -508 కుటుంబానికి పోలీసు భద్రత నుండి మంజూరైన 8,00000/- లక్షల చెక్కును, శ్రీనివాసులు భార్య శ్రీలక్ష్మి , కుమార్తె , సాహితి వారి కుటుంబ సభ్యులకు కలిసి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ భద్రత చెక్కులను అందజేశారు.
ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ చనిపోయిన పోలీసుల కుటుంబాలకు పోలీసు శాఖ అన్ని రకాలుగా అండగా నిలుస్తుందని, ప్రభుత్వం ద్వారా వారికి రావాల్సిన అన్ని రకాల లబ్ది సాధ్యమైనంత త్వరగా ఇప్పించేలా కృషి చేస్తామని ఆయన చెప్పారు. అదే విధంగా భద్రత స్కీమ్ ద్వారా చనిపోయిన పోలీసు కుటుంబాలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమములో పోలీసు కార్యాలయం ఏఓ, సునందన, స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, ఉన్నారు.



## ప్రజల దాహార్తి తీర్చిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

**టీ మీడియా, మార్చి 24,వనపర్తి బ్యూరో :**
శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని బీసీ ( బోయ) కాలనీ లో గత రెండు నెలలుగా ప్రజలు నీళ్లు చాలక ఇబ్బందులు పడుతున్నారని శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజుకి తెలుపగా శ్రీ హరి రాజు తక్షణమే స్పందించి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి ఆదేశాలతో ఎండాకాలం ప్రజలకు నీటి సమస్య రాకూడదు అని సోమవారం కొత్త మోటార్ ను బిగించడం జరిగింది.చెప్పిన వెంటనే స్పందించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు కి బీసీ (బోయ) కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలియచేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు,మండల ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి ఆశన్న, బీసీ బోయ కాలనీ ప్రజలు రాఘవేంద్ర, బోరింగ్ బిచ్చన్న, కిట్టు, కురుమూర్తి, బాలరాజ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## వీధిలైట్లు ఏర్పాటు చేయించిన వజ్రాల రమేష్

**టీ మీడియా, మార్చి 24, వనపర్తి బ్యూరో :**
వనపర్తి జిల్లా కేంద్రంలోని 24 వ వార్డులో గత కొన్ని రోజుల నుంచి వీధిలైట్లు పడకపోవడంతో బాటసారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గుర్తించిన ప్రజానాయకుడు వజ్రాల రమేష్ మున్సిపల్ కమిషనర్ ను పిలిపించి మాట్లాడి లైట్లు వేయడం జరిగింది.



# రిజిస్ట్రేషన్ల ఛార్జీలు పెంపు

- పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- ఎల్ఆర్ఎస్ గడువు పొడిగించే ఆలోచనలేదు



**టి మీడియా, మార్చి 24, హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో ఎల్ఆర్ఎస్‌కి ఆశించిన స్పందన ఉందని, అయితే గడువు పొడిగించాలనే ఆలోచన ఇప్పటివరకూ లేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఎల్ఆర్ఎస్ కోసం డబ్బులు చెల్లించిన ప్రతి ఒక్కరికీ తగిన పరిశీలన అనంతరం ప్రొసీడింగ్స్ ఇస్తామని అన్నారు. గతంలో 10శాతం రిజిస్ట్రేషన్ అయిన లేఅవుట్లలో మిగిలిన 90 % ప్లాట్స్‌కు కూడా ఇప్పుడు ఎల్ఆర్ఎస్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. అసెంబ్లీ ఆవరణలో పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. భూభారతి అమల్లోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెరుగుతాయని పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. రెవెన్యూ సర్వే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని దాదాపు వెయ్యి మంది సర్వేయర్లను నియమిస్తామని అన్నారు. స్లాట్ విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చి ఆధార్ కార్డుతో అనుసంధానం చేస్తామని వెల్లడించారు. అయితే, గతంలో ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న 12 లక్షల సాదాబైనామీలను మాత్రమే భూభారతి వచ్చిన తరువాత పరిష్కరిస్తామని తెలిపారు. అసైన్డ్ భూములు అమ్ముకోవడానికి అవకాశం లేదని, భూముల రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి అని, భూమికి మ్యాప్ లేని వాళ్లకు కూడా సర్వే చేయించి నిర్ధారిస్తామని అన్నారు.

# మొబైల్ అలెర్ట్స్ ద్వారా ఎండ తీవ్రత సమాచారం

- మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు
- అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



**టీ మీడియా, మార్చి 24, అమరావతి :**
రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి ఎద్దడి కనిపించకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో వేసవి ప్రణాళికపై విపత్తు నిర్వహణ, పంచాయితీరాజ్, మున్సిపల్, వైద్యారోగ్యశాఖల పై సీఎం సమీక్ష నిర్వహించారు. ఉష్ణోగ్రతల తీవ్రతలకు సంబంధించిన సమాచారం ఎప్పటికప్పుడు మొబైల్ ఫోన్ల ద్వారా చేరవేయాలని సూచించారు. ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ మరణాలు నివారించాలని స్పష్టం చేశారు. తీవ్ర వడగాలులు వీచే ప్రాంతాల్లో మజ్జిగ కేంద్రాలు, చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పశువుల కోసం గ్రామాల్లో రూ.35 కోట్లతో 12,138 నీటితొట్ల నిర్మాణం చేయాలని సూచించారు. పాఠశాలల్లో వాటర్ బెల్ విధానం అమలు చేయాలన్నారు. తాగునీరు అందుబాటులో ఉంచాలని సూచించారు. అడవుల్లో అగ్నిప్రమాదాలుపై అప్రమత్తంగా ఉండాలి, డ్రోన్లతో పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనూ తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య కనిపించకుండా చూడాలని, అందుకు అనుగుణంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వేసవి ప్రణాళికపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై డిజాస్టర్ మేనేజ్మెంట్, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆరోగ్య శాఖల అధికారులతో సమీక్ష చేశారు. ఎండల తీవ్రతపై ముందుగా వివిధ విభాగాల నుంచి సమాచారం తెప్పించి ప్రజలను అప్రమత్తం చేయాలని డిజాస్టర్ మేనేజ్మెంట్ అధికారులకు సీఎం సూచించారు.




## ఏడాదిన్నరలో 5 సార్లు బదిలీ..

- గుండెపోటుతో తహసీల్దార్ మృతి

**టీ మీడియా, మార్చి 24, బాన్సువాడ:**
ఆయనో నిజాయితీ పరుడైన ప్రభుత్వ అధికారి. భార్య కూడా ప్రభుత్వ ఉద్యోగి. దంపతులిద్దరూ ఒకేచోట పనిచేసే అవకాశం ఉన్నా ఉన్నతాధికారుల నిర్లక్ష్యం వల్ల ఏడాదిన్నర కాలంలో వరుసగా ఐదు సార్లు బదిలీ చేశారు. దీంతో తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన ఆయన గుండెపోటుతో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో ఓ ప్రభుత్వాధికారికి జరిగిన అన్యాయం ఇది. తోటి ఉద్యోగులు తెలిపిన ప్రకారం..నాలుగు రోజుల క్రితం తహసీల్దార్ల బదిలీల జాబితా వెలువడింది. ఇందులో బాన్సువాడ ఆర్డీవో కార్యాలయంలో తహసీల్దార్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ (59)ని ఎల్లారెడ్డి ఆర్డీవో ఆఫీస్‌కు బదిలీ చేశారు. సర్కార్ ఉత్తర్వుల మేరకు ఆయన ఈ నెల 24న విధుల్లో చేరాల్సి ఉంది. అయితే మార్చి 22న అర్ధరాత్రి విజయ్ కుమార్ గుండెపోటుకు గురయ్యారు. దీంతో ఆయన ఆదే రోజు మృతి చెందారు. విజయ్‌కుమార్ స్వగ్రామం ఆర్మూర్. ఆయన భార్య ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. వీరి దంపతులకు ఇద్దరు కూతుళ్లు. భార్యాభర్తలు ఒకే దగ్గర పనిచేసేందుకు అవకాశమున్నా, ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో ఏడాదిన్నరలో ఐదుసార్లు బదిలీ చేశారు. ఎన్నికల బదిలీల్లో భాగంగా నిర్మల్ జిల్లాకు బదిలీ చేశారు. ఆ తర్వాత మళ్లీ నిబంధనలకు విరుద్ధంగా ఆదిలాబాద్ జిల్లాలో పోస్టింగ్ ఇచ్చారు. స్పౌస్ కోటాలో నిజామాబాద్‌కు బదిలీకి ప్రయత్నం చేయగా అతడి విజ్ఞప్తిని అధికారులు పట్టించుకోకుండా కామారెడ్డికి బదిలీ చేశారు. అనారోగ్య సమస్యలు ఉన్నాయని ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా కామారెడ్డి జిల్లాలో మరో మూడు సార్లు బదిలీ చేశారు. ఇలా తరచూ బదిలీలతో విసిగెత్తి తీవ్ర మానసిక ఒత్తిడికి గురైన విజయ్ కుమార్‌కు తాజాగా గుండెపోటు వచ్చింది. దీంతో కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లో ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ ఆయన శనివారం అర్ధరాత్రి మృతి చెందారు.

## రైతులకు సాగు లాభాలు లక్ష్యం

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- పంటల మార్పిడి విధానం పై దృష్టి సారించాలి

**టీ మీడియా, మార్చి 24, వైరా:**



రైతులకు సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా పని చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్, వైరా కృషి విజ్ఞాన్ కేంద్రంలో నిర్వహించిన మధ్య తెలంగాణ మండల వ్యవసాయ పరిశోధన విస్తరణ సలహా సంఘం సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి 1950 తరువాత దేశంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో ఆహార సంక్షోభ ప్రమాదం వచ్చినప్పుడు ఆధునిక పద్ధతులలో వ్యవసాయంపై దృష్టి సారించి, హరిత విప్లవం లక్ష్యంగా కృషిచేసి ప్రస్తుతం దేశ అవసరాలకు మించి పండించే స్థాయికి చేరుకున్నామని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా గత 15 నుంచి 20 సంవత్సరాలుగా రైతుల ఆదాయం తగ్గుతుందని అన్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా కూడా రైతులు నష్టపోతున్నారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఏ పంట పండించాలనే అంశంపై విస్తృతంగా చర్చ పెట్టుకోవాలని కలెక్టర్ సూచించారు. వరిపై రైతులు అధికంగా ఆధారపడటం మంచిది కాదని అన్నారు. ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు అవగాహన కల్పించాలని, వారికి ప్రత్యామ్నాయ పంటలపై అవసరమైన సహాయ, సహకారాలు, మార్కెటింగ్ అవకాశాలు చూపకపోవడం వల్ల వరి పంట విస్తీర్ణం విపరీతంగా పెరుగుతుందని అన్నారు. గతంలో సంవత్సరానికి 40 వేలు ఎకరానికి వరిపై వచ్చేదని, ప్రస్తుతం 20 వేల రూపాయల లాభం రాకపోయినా అదే పంటను కొనసాగిస్తున్నామని అన్నారు. ఆయిల్ పామ్, కూరగాయలు, డ్రాగన్ ఫ్రూట్ వంటి ఇతర లాభసాటి పంటల సాగు వైపు రైతులు దృష్టి పెట్టాలని అన్నారు. రైతులతో వ్యవసాయ విస్తరణ అధికారులు, ఇతర క్షేత్రస్థాయి సిబ్బంది రెగ్యులర్ గా ఇంటరాక్ట్ అవుతూ ప్రత్యామ్నాయ పంటలపై సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం పెంచాలని కలెక్టర్ సూచించారు. ఆధునికతను రైతుల వరకు చేర్చేందుకు కృషి చేయాలని అన్నారు. రైతుల దృష్టి కోణంలో పరిశోధనలు జరగాలని కలెక్టర్ తెలిపారు. నూతన సాగు పద్ధతులు మొదటి పెద్ద రైతుల ద్వారా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆధునిక సాగు పద్ధతులపై రైతులకు క్షేత్ర స్థాయిలో చూపించి నమ్మకం కలిగించాలని అన్నారు. ల్యాబ్ టు ల్యాండ్ విధానం అమలుపై దృష్టి సారించాలని అన్నారు. మన రాష్ట్రంలో ప్రభుత్వాలు రైతులకు ఆధునిక సాగు పద్ధతులు అందించాలనే లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించిందని, రైతు వేదికల నిర్మాణం, రైతు నేస్తం వంటి కార్యక్రమాలను అమలు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. రైతు నాయకులు, వ్యవసాయ విస్తరణ అధికారులు ముందుండి సాగు పద్ధతులపై మార్పు తీసుకొని రావాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ప్రతి గ్రామం, మండలం, డివిజన్, జిల్లా స్థాయిలో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శి, వ్యవసాయ విస్తరణ అధికారి, మండల స్థాయిలో తహసిల్దార్ ఆధ్వర్యంలో, డివిజన్ స్థాయిలో ఆర్డీఓ ఆధ్వర్యంలో 7 శాఖలకు సంబంధించిన అధికారులు సమన్వయంతో పని చేస్తున్నారని తెలిపారు. నీటి పారుదల, విద్యుత్తు, రెవిన్యూ, వ్యవసాయ, హార్టికల్చర్ అధికారులు సమన్వయంతో పని చేస్తేనే మంచి ఫలితాలు సాధ్యం అవుతాయని అన్నారు. సమన్వయంతో పనిచేయడం వల్ల ఖమ్మం జిల్లాలో ఎకరం పంట కూడా ఎండిపోకుండా ఉందని అన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో సాగు లాభాలు పెంచడమే లక్ష్యంగా మనమందరం పని చేయాలని అన్నారు. ప్రస్తుతం మనకు అందుబాటులో ఉన్న చట్టాలు, వ్యవస్థ నుంచే మంచి మార్పు తీసుకుని రావచ్చని అన్నారు. యువత వ్యవసాయ రంగంలోకి రావడం లేదని, భవిష్యత్తులో దేశ ఆహార భద్రత మరోసారి ముప్పుకు గురయ్యే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం, డైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్ డాక్టర్ ఎం యాదాద్రి, వరంగల్ ఆర్. ఏ.ఆర్.ఎస్. అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఆర్.ఉమా రెడ్డి, డిడిఏ సింగా రెడ్డి, ఆర్.ఈ. ఏ.సి. మెంబర్ టి. రాణాప్రతాప్, సిద్దిపేట, సంగారెడ్డి, మహబూబాబాద్, కొత్తగూడెం, ఖమ్మం వ్యవసాయ అధికారులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతి ప్రశ్నాపత్రం లీక్

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులు, పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైంది. పటిష్ఠ బందోబస్తు నడుమ పరీక్షలు నిర్వహిస్తున్నారు. అమ్మాయి దగ్గరకి వచ్చి పేపర్ చూపించాలని భయపెట్టి : నల్గొండ జిల్లా శాలిగౌరారం గ్రామానికి చెందిన విద్యార్థిని నకిరేకల్‌లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో పదో తరగతి చదువుతోంది. ఈనెల21 తేదీన తెలుగు పరీక్ష రాయడానికి పరీక్ష కేంద్రానికి వెళ్లింది. పరీక్ష ప్రారంభమైన కొద్దిసేపటికి రూం నెంబర్ 8 వద్దకు ఓ బాలుడు గోడ దూకి వచ్చి ఝాన్సీలక్ష్మిని ప్రశ్నాపత్రం చూపించాలని భయభ్రాంతాలకు గురిచేశాడు. ఈ క్రమంలో ప్రశ్నాపత్రం చూపించటంతో సెల్‌ఫోన్‌లో ఫొటో తీసుకున్న బాలుడు సమీపంలోని ఓ జిరాక్స్ సెంటర్‌కి వెళ్లి జిరాక్స్‌లు తీశాడు.

### డీబార్ చేశారంటూ ఆవేదన

తర్వాత కొంతమందికి వాట్సప్ చేశాడు. అది కాస్తా సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టింది. ఘటనలో విద్యార్థిని ప్రమేయంపై విచారించడానికి నకిరేకల్ పోలీసులు యువతి, ఆమె తండ్రిని స్టేషన్‌కి పిలిపించి విచారించారు. తర్వాత ఇంటికి పంపించారు. అయితే విచారణ అనంతరం తనని డీబార్ చేశారని ఆ విద్యార్థిని వాపోయింది. తనకు పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని కోరింది.

## 5 వేల 58 కోట్ల రూపాయల వార్షిక బడ్జెట్

(మొదటిపేజీ తరువాయి..)

నిర్మించేందుకు ధృడ సంకల్పంతో కార్యాచరణ అమలు . ఇందుకోసం అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆయా రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం భూమి కేటాయించాలని కోరుతూ లేఖలుభూమి కేటాయింపులు అనుసరించి వేగంగా అన్ని రాష్ట్రాల రాజధానులలో శ్రీవారి ఆలయాల నిర్మాణాలు మొదలురాష్ట్రంలోని చిన్న చిన్న పట్టణాలు, గ్రామాలు, దళిత వాడల్లో ఆర్థిక స్తోమత లేక నిర్మాణంలో ఆగిపోయిన దేవాలయాలను, శిధిలావస్థకు చేరిన దేవాలయాలను పునరుద్ధరించాలని నిర్ణయించాము. కొత్త దేవాలయాల నిర్మాణ ప్రతిపాదనలకు కూడా ఆర్థిక సహకారం అందిస్తాం. ఈ కార్యక్రమాల కోసం శ్రీవాణి ట్రస్టు నుంచి ఆర్థిక సాయం అందించి, రాష్ట్రంలో దేవాలయాల పునరుద్ధరణ, నిర్మాణ కార్యక్రమాలను వేగంగా పూర్తి చేయిస్తాము. ఈ ప్రక్రియకు టిటిడి అధిక ప్రాధాన్యత ఇస్తూ.. నిరంతరాయంగా, ఎక్కడా రాజీపడకుండా దేవాలయాల అభివృద్ధి కార్యక్రమాల ద్వారా రాష్ట్రం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లేలా చర్యలు చేపట్టడం జరుగుతుంది. ఇటీవల అమరావతిలో శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో అన్ని దేవాలయాల్లో శ్రీవారి కళ్యాణాలు వైభవంగా నిర్వహించేందుకు చర్యలువృద్ధులు, దివ్యాంగులకు ఆఫ్‌లైన్‌లో దర్శన టికెట్లు కేటాయింపు కోసం ప్రయోగాత్మకంగా గత విధానాన్ని అమలు చేయాలని టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకుంది. టీటీడీ పర్మినెంట్ ఉద్యోగులకు మూడు నెలలకు ఒకసారి సుపథం దర్శనం కల్పించడంతో పాటు వీఐపీ దర్శన వేళలను మారుస్తామని చెప్పారు..టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడు.

## ఈ టూర్‌లో నైనా తేలేనా?

(మొదటిపేజీ తరువాయి..)

నాలుగు మాత్రమే మిగులుతాయి. అందులో ఒకటి ముదిరాజ్ సామాజిక వర్గానికి ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. అదే విధంగా ప్రాతినిధ్యం లేని జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలను మంత్రి వర్గంలోకి తీసుకోవాలని రాష్ట్ర కమిటీ యోచిస్తోంది. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజక వర్గం నుంచి సుదర్శన్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిలు గట్టిగా ప్రయత్నిస్తున్నారు. మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరిముదిరాజ్ ఒక్కడికి అందరి నుంచి మద్దతు లభిస్తోంది. ఒక మైనార్టిటీ ముస్లిం సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాలని యోచిస్తున్నప్పటికీ ఆ స్థాయిలో ఎవరు కనిపించకపోవడంతో అందుబాటులో ఉన్న మండలి సభ్యులను ఇందుకు రంగంలోకి దింపుతారా అనేది స్పష్టత రాలేదు. ఇప్పటి వరకు జరిగిన సంఘటనలను బట్టి చూస్తే విజయశాంతి పేరు బాగా ప్రచారం జరుగుతోంది. పార్టీ అధిష్ఠానంతో చర్చించిన తర్వాత వాస్తవ పరిస్థితులు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఎంఎంటీఎస్ ట్రైన్‌లో యువతిపై అత్యాచారయత్నం..!

(మొదటిపేజీ తరువాయి..)

ట్రైన్‌లో నుంచి ఒక్కసారిగా దూకేసింది.. దీంతో యువతికి తీవ్రగాయాలయ్యాయి. తీవ్రగాయాలపాలైన ఆ యువతిని పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న సికింద్రాబాద్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.. దుండగుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి..

**వివరాల ప్రకారం..**
మేడ్చల్‌లోని హాస్టల్‌లో ఉంటున్న ఆ యువతి సెల్‌ఫోన్ పాడవడంతో సికింద్రాబాద్ వచ్చింది. సెల్‌ఫోన్ బాగుచేయించుకున్న తర్వాత తిరిగి ఎంఎంటీఎస్‌లో మేడ్చల్ బయల్దేరింది. మహిళల కోచ్‌లో తనతోపాటు ఉన్న మరో ఇద్దరు మహిళలు అల్వాల్‌లో దిగిపోయారు. కాసేపట్లో మేడ్చల్ వస్తుందన్న సమయంలో ఓ దుండగుడు ఆ కోచ్‌లోకి ప్రవేశించి ఆమెపై అత్యాచార యత్నానికి పాల్పడ్డాడు. అతడి నుంచి తప్పించుకునేందుకు ఆ యువతి కదులుతున్న ట్రైన్‌లో నుంచి దూకేసింది. ఆమెకు తీవ్ర గాయాలవడంతో జీఆర్పీ పోలీసులు గాంధీ ఆస్పత్రికి తరలించారు. సీసీ ఫుటేజీల ఆధారంగా దుండగుడి ఆచూకీ కోసం గాలిస్తున్నారు పోలీసులు..



## పార్లమెంట్‌లో మన అరకు కాఫీస్టాల్

**టీ మీడియా, మార్చి 24, ఢిల్లీ:**
ఇకపై పార్లమెంట్‌లో ఎంపీలంతా ఇకపై అరకు కాఫీని టేస్ట్ చెయ్యొచ్చు.. ఇందుకోసం సోమవారం క్యాంటీన్ సంగం–1లో అరకు కాఫీ స్టాల్‌ను పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రారంభించారు.. కేంద్ర గిరిజన శాఖ మంత్రి జువల్ ఓరం, పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడితోపాటు కూటమి ఎంపీలంతా అరకు కాఫీ స్టాల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. అరకు కాఫీకి విస్తృత ప్రచారం కల్పించేందుకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా అవకాశం ఇవ్వడంతో%ెూ% పార్లమెంట్ ఆవరణలో ఇవాల్టి నుంచి అరకు కాఫీ స్టాల్ అందుబాటులోకి వచ్చింది. 2 కాఫీ స్టాల్స్ ఏర్పాటు చేసుకోవడానికి అనుమతి ఇవ్వడంతో సంగం 1, 2 కోర్ట్ యార్డ్ వద్ద ఈ స్టాల్స్ ఏర్పాటు చేశారు.. దీనికి సంబంధించి ఇవ్వాల్టి నుంచి కాఫీ స్టాల్స్ అందుబాటులోకి రానున్నాయి..కాఫీ స్టాల్స్ ప్రారంభం కోసం రెండ్రోజుల ముందే గిరిజన కోఆపరేటివ్ సొసైటీ అధికారులు ఢిల్లీకి వెళ్లారు. ఏపీ మంత్రి గుమ్మడి సంధ్యారాణి కూడా అక్కడే ఉన్నారు. అరకు కాఫీకి ఈ స్థాయి గుర్తింపు రావడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఏపీ గిరిజనుల కష్టాన్ని ప్రపంచం గుర్తించబోతున్నందుకు గర్వంగా కూడా ఉందని తెలిపారు. పార్లమెంట్ లో మన అరకు కాఫీ స్టాళ్ళ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి గుమ్మడి సంధ్యారాణి ముందుగా లోక్ సభ స్పీకర్ శ్రీ ఓం బిర్లాను కలిసి మన గిరిజన ఉత్పత్తులు, అరకు కాఫీని వారికి అందించారు.

## విధులకు దూరంగా జస్టిస్ యశ్వంత్ వర్మ

- తుదుపరి ఆదేశాలు వచ్చే వరకు



**టీ మీడియా, మార్చి 24, ఢిల్లీ :**
ఢిల్లీ హైకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ నివాసంలో నోట్లకట్టలు దొరికాయన్న ఆరోపణలు వేళ ఆయనను విధులు నుంచి దూరంగా ఉంచాలని ఢిల్లీ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు జస్టిస్ యశ్వంత్ వర్మకు విధులకు దూరంగా ఉండాలని ఆదేశిస్తూ ఢిల్లీ హైకోర్టు రిజిస్ట్రీ నోటీసులు జారీ చేసింది. తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని తెలిపింది.

**'న్యాయవ్యవస్థపైనే నమ్మకం పోతుంది**
మరోవైపు ఈ వ్యవహారంలో న్యాయపరమైన దర్యాప్తు జరగాలని, ఆయనపై అభిశంసన తీర్మానం పెట్టాలని ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. 'దేశ చరిత్రలో ఒక న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు బయటపడటం ఇదే తొలిసారని' ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ అన్నారు. ఈ ఘటనతో ప్రజలకు న్యాయవ్యవస్థపై ఉన్న నమ్మకం దెబ్బతింటుందని పేర్కొన్నారు. వెంటనే ఆయన రాజీనామా చేయాలని, పార్లమెంట్‌లో కూడా ఈ వ్యవహారంపై చర్చించాలని డిమాండ్ చేశారు. గతంలో ఓ న్యాయమూర్తి తన పదవికి రాజీనామా చేసి మరుసటి రోజే రాజకీయ పార్టీలో చేరడం, ఓ సీజేఐ పదవీ విరమణ చేసి పార్లమెంటు సభ్యుడిగా బాధ్యతలు చేపట్టడం, ఇప్పుడు మరో న్యాయమూర్తి ఇంట్లో నోట్ల కట్టలు దొరకడం ఇలాంటి ఘటనలు న్యాయ వ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయని' తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ కల్యాణ్ బెనర్జీ అన్నారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న న్యాయమూర్తిని అభిశంసించాలని సీపీఐ ఎంపీ పి.సందోశ్ కుమార్ డిమాండ్ చేశారు.

# వాహనదారులకు షాక్

- ఏప్రిల్ 1 నుండి నో పెట్రోల్, డీజిల్

**టీ మీడియా, మార్చి 24, ఢిల్లీ :**
కాలుష్యాన్ని ఎదుర్కోవడానికి ఢిల్లీ ప్రభుత్వం కొత్త విధానాన్ని అమలు చేస్తోంది. దీని కింద పాత వాహనాలకు పెట్రోల్ పంపుల వద్ద పెట్రోల్ లేదా డీజిల్ వేసుకునేందుకు అనుమతి ఉండదు. ఏప్రిల్ 1 నుండి నగరంలోని పెట్రోల్ పంపులలో ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ నిర్దేశించిన వయోపరిమితి కంటే ఎక్కువ ఉన్న వాహనాలను గుర్తించడంలో ఈ కెమెరాలు సహాయపడతాయి. దీనితో పెట్రోల్ పంపులు అటువంటి వాహనాలకు ఇంధనం ఇవ్వడానికి నిరాకరిస్తాయి.

**ఎలాంటి వాహనాలకు ఈ నిబంధనలు**
టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం.. ఈ నియమం ఏప్రిల్ 1 నుండి ఢిల్లీలో అమల్లోకి వస్తుంది. ఢిల్లీ అంతటా పాత వాహనాలు పెట్రోల్, డీజిల్‌ను వినియోగించకుండా నిరోధించడం ద్వారా ప్రభుత్వ ఆదేశాలను మెరుగ్గా పాటించడం ఈ చొరవ లక్ష్యం. ఇప్పుడు ఈ నియమం ఎన్ని పాత వాహనాలకు వర్తిస్తుందనేది ప్రశ్న. ఎన్‌జీటీ మార్గదర్శకాల ప్రకారం, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్ వాహనాలకు, 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలకు ఇంధనం నింపడం నిషేధించనుంది.

**ఎలా పని చేస్తుంది?**
పెట్రోల్ పంపుల వద్ద ఏర్పాటు చేసిన ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్ (%ూచీూ=%) కెమెరాలు వాహనాల తయారీ సంవత్సరాన్ని స్కాన్ చేస్తాయి. అంటే వాహనం వయస్సు %చీ+ు% నిర్ణయించినదానికంటే ఎక్కువగా ఉంటే అలాంటి వారికి పెట్రోల్, డీజిల్ ఉండదు. ఈ కెమెరాలు నిజ సమయంలో నంబర్ ప్లేట్‌లను స్కాన్ చేయడం ద్వారా వాహనాలను గుర్తిస్తాయి. ఢిల్లీలో దాదాపు 500 పెట్రోల్ పంపులు ఉన్నాయి. వీటిలో 80% ఇప్పటికే ఏర్పాటు చేశాయి. వాహనం తయారైన సంవత్సరం బట్టి పెట్రోల్, డీజిల్‌ను వేయనున్నారు. వాహన వయోపరిమితిని గుర్తించి దానిని డిఫాల్టర్‌గా ప్రకటిస్తుంది.

**ఉల్లంఘిస్తేం ఏం అవుతుంది?**
ఈ మొత్తం ప్రక్రియ వాహన్ పోర్టల్‌కు అనుసంధానించబడి ఉంటుంది. దీని ద్వారా వాహనం రిజిస్ట్రేషన్ నంబర్ ఆధారంగా సమాచారం అందిస్తుంది. ఇది కాకుండా, ఏదైనా పాత వాహనం మళ్లీ రోడ్డుపై కనిపిస్తే, దానిని స్క్రాప్ యార్డ్‌కు పంపుతారు. ప్రభుత్వం ఇప్పటివరకు 59 లక్షల పాత వాహనాల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేసింది. కానీ ఇప్పటికీ చాలా వాహనాలు రోడ్లపై తిరుగుతున్నాయి. ఏదైనా వాహనం ఈ నియమాన్ని ఉల్లంఘిస్తే వాహన యజమాని రూ. 10,000 జరిమానా చెల్లించాల్సి ఉంటుంది. మళ్లీ పట్టుబడితే దానిని రద్దు చేస్తారు.

